నేటి దినపత్రిక
# సూర్య

మంగళవారం
28 నవంబర్
2023
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

“ద్విముఖ వ్యూహంతో ప్రత్యర్థులకు చుక్కలు”

- నియోజకవర్గాల అభ్యర్థుల మార్పుకు శ్రీకారం
- బిసి అభ్యర్థులను రంగంలోకి తీసుకొచ్చే ఎత్తుగడ
- ఆపరేషన్ ఆకర్షతో ప్రత్యర్థుల ధైర్యాన్ని దెబ్బకొట్టే వ్యూహం
- మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి నేతలతో మంతనాలు



## గెలుపే లక్ష్యంగా..
# వైసీపీ ప్రయోగాల కూర్పు




**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

పాలక వైసిపి వ్యూహం మార్చుకొంటోంది. టిడిపి, జనసేన కలయికతో ఎక్కడా నష్ట కలగకుండా వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ప్రయోగాల కూర్పుకు శ్రీకారం చుడుతున్నట్లు సమాచారం అందుతోంది. ఈ నేపధ్యంలో మన బలం కంటే, ప్రత్యర్థుల బలహీనతలను తెలుసుకుంటే విజయం సాధించవచ్చన్న చాణుక్యుని వ్యాక్యాన్ని నమ్మిన వైసిపి అధినేత, మఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి **మిగతా 3వ పేజీలో**

## స్పందన ఫిర్యాదులను
# తక్షణమే పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూటీ**

ప్రజా సమస్యల పరిష్కారానికి స్పందనలో ప్రజలు అందించిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే అధికారులు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , డీఆర్ఓ కే. చంద్రశేఖర రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్ర రావు, ఆర్డీఓ పి. శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 155 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు **మిగతా 3వ పేజీలో**





## శివాలయాలకు పోటెత్తిన భక్తులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: కార్తీక మాసం సోమవారం పౌర్ణమి రోజున భక్తులు వేలాదిమంది శివాలయాలకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి శివాలయాలకు భక్తులు పోటెత్తారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ దేవాలయాలకు వచ్చి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సత్తెనపల్లి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న శివాలయాలకు భక్తులు వేలాదిమందిగా తరలి వెళ్లి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేయాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గంలో ఓటర్ల జాబి తాలో అవకతవకలు తావులేకుండా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని జాబి తాను పారదర్శకంగా తయారు చేయాలని జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొ న్నారు. సోమవారం సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భారతీయులు "జీరో" ను కనిపెడితే అధికార పార్టీ నాయకులు మాత్రం అదే "జీరో" ను డోర్ నెంబర్ గా చేసుకొని పదుల సంఖ్యలో ఓట్లు చేర్చవచ్చని కనిపెట్టారని ఎద్దేవా చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా 2024 కు సంబంధించి గత నెల 27న అధికారులు విడుదల చేసిన ముసాయిదా జాబితా తప్పుడు తడకలుగా ఉందన్నారు. మృతులు, డబుల్ ఎంట్రీలు, జీరో డోర్ నంబర్ల పై నమోదైన ఓట్లు తొలగించి జాబితాను స్వచ్ఛీకరణ చేస్తామని అధికారులు చెప్పిన మాటలు వాస్తవ పరిస్థితిల్లో సత్య దూర%శీ%గా ఉందన్నారు. నియోజకవర్గంలో సుమారు 2,34,442 లక్షల ఓట్లు ఉంటే కొత్తగా సుమారు మూడు వేల పై చిలుకు మందికి ఓటు హక్కు కల్పించారని చెప్పారు. అయితే 18 ఏళ్ళు నిండిన వారికి ఓటు హక్కు కల్పించే విషయంలో కొంత మంది బీఎల్ఓ లు వ్యహరిస్తున్న తీరు విమర్శిలకు తావిస్తోందని తెలిపారు. ఇప్పటికైనా ఓటర్ల జాబితాపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పారదర్శకంగా తాయారు చేయాలని, లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో వీధి, న్యాయ పోరాటాలు చేస్తామని ఆయన తెలిపారు. ఓటర్లు కూడా తమ ఓటు ఉందో లేదో ఓటర్ల జాబితాలో ఒకసారి పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. జాబితాలో పేరు లేకపోతే తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు.

## దీక్ష స్వాములకు జ్ఞానేశ్వర్ రావు సద్ది ఏర్పాటు



వినుకొండ మేజర్ న్యూస్: అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ సేవలు మలదరులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయవాది ముప్పాళ్ళ జ్ఞానేశ్వరవు కోరారు.వినుకొండ పాత శివాలయంలో ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ జ్ఞానేశ్వర్ రావు వివిధ రకాల మాలలు ధరించిన స్వాములకు సద్ది వితరణ ఏర్పాటు చేశారు.తన కన్న తల్లీ నారాయణమ్మ తో కలిసి జ్ఞానేశ్వరరావు స్వాములకు సద్ది వితరణ చేశారు. మాలలు ధరించిన స్వాముల కు సద్ది వితరణ చేసే భాగ్యం కల్పించగలగడం అదృష్టంగా బావిస్తున్నని, జ్ఞానేశ్వర్ రావ్ అన్నారు అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ సేవలు అభినందిస్తూ స్వామి మాలదారులు సేవలను సద్వినియోగం చేసుకోవాలని జ్ఞానేశ్వరరావు కోరారు

## కమ్మ సామాజిక వర్గం మీద జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గం మీద జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని ఆ వర్గానికి చెందిన నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణని, నారా చంద్రబాబు నాయుడు నియమించిన తరువాత "కన్నా" నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు... పార్టీ కార్యక్రమాలలో అందర్నీ కలుపుకుపోతూ పని చేస్తున్నారు...పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి. కానీ ఇటీవల సోషల్ మీడియాలో కొంతమంది కావాలని దుష్ప్రచారం చేస్తూ... కమ్మ సామాజిక వర్గం వారు, కన్నాకి సహకరించటం లేదని, కమ్మ సామాజిక వర్గం నాయకులతో "కన్నా" దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫేక్ న్యూస్ సృష్టించి ఏదో ఒక రకంగా గందరగోళ పరిచే దానికి ప్రయత్నిస్తున్నారని దయబట్టారు. కానీ "కన్నా " మా



సామాజిక వర్గాన్ని కలుపుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కన్నా లక్ష్మీనారాయణ గెలుపు ఖాయమని జనసేన, తెలుగుదేశం పార్టీ కలిసిన తరువాత తమకు ఓటమి ఖాయమని భావించిన అధికార పార్టీ నాయకులు, కమ్మ సామాజిక వర్గం మీద దుష్ప్రచారం లేవనెత్తారని ఆరోపించారు. ఈ సమావేశ సందర్భముగా కమ్మ సామాజిక వర్గ సోదరులు అందరూ అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని కన్నా ని మంచి మెజారిటీతో గెలిపించడానికి, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయటానికి కృత నిశ్చయంతో ఉన్నామని, ఇలాంటి అబూత కల్పనలు నమ్మవద్దని, ఇక ముందు ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరిస్తున్నామని ఆ వర్గానికి చెందిన నాయకులు స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక సమావేశంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఎల్లినేడి రామస్వామి నాగోతు సౌరయ్య, బాజీ చౌదరి, వక్కంటి అజయ్ కుమార్, ఆళ్ల అమరేశ్వరరావు, బత్తుల నాగేశ్వర రావు, కోమటినేని శ్రీనివాసరావు, ఆళ్ల సాంబ య్య, రావిపాటి దేవేంద్రరావు, మక్కపాటి రామ చంద్రరావు, ఎల్లినేడి లక్ష్మీ తులసి పాల్గొన్నారు.

## ఏ పి ఎస్ ఆర్ టి సి ఆస్తులు యాజమాన్యానికి చెందాలి : పూజల వెంకట కోటయ్య




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఏ పి ఎస్ ఆర్ టి సి ఆస్తులు యాజమాన్యానికి చెందాలని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య అన్నారు. సోమవారం న్యాయవాదుల ఆధ్వర్యంలో సత్తనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ భవనంలో జరిగిన సమావేశంలో వెంకట కోటయ్య మాట్లాడారు. సత్తనపల్లి పట్టణం ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ పరిధిలోని భూమిని ఆనాడు దేవదా య శాఖ నుండి రవాణా శాఖ కార్యక లాపాలకు బస్టాండ్, డిపో నిర్మాణం కు సేకరించడం జరిగిందన్నారు. అదేవిధంగా నేడు ప్రభుత్వ రంగ సంస్థ ఆస్తులను కాపాడాల్సిన మం త్రి అంబటి రాంబాబు అన్యాక్రాంతం అవుతుంటే చోద్యం చూడటం బాధ్యతారహితం అని వ్యాఖ్యానిం చారు. సత్తెనపల్లి పట్టణంలో కట్టుబడి పూ ర్తయి నిరుపయోగంగా ఉన్న జిల్లా పరిషత్ భవ నం, షాదీ ఖానా వంటి వాటిని తక్షణమే ఉపయో గంలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశా రు. ఏదైనా అన్యాక్రాంతానికి సొంత ప్రయత్నాలకు మలుచుకోవాలనుకుంటే న్యాయపరమైన రక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో అనుమోలు జయరామ్, దివ్వెల శ్రీనివాస రావు, షేక్ జానీ ఖాజా వలి, బొక్కా సంగీతరావు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తిక పౌర్ణమి వేడుకలు



వినుకొండ మేజర్ న్యూస్: ప్రజలందరికీ శివుని ఆశీసులు ఉండాలని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు, మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మక్కెన మల్లికార్జునరావు లు ఆకాంక్షించారు. కార్తిక పౌర్ణమి పురస్కరించుకొని వినుకొండ గుంటి ఆంజనేయ స్వామి ఆలయంలో కోటి దీపోత్సవ పూజా కార్యక్రమాలను, ఆలయ కమిటీ అధ్యక్షులు చుండూరి శ్రీమన్నారాయణ, అర్చన మూర్తి ఆధ్వర్యంలో కోటి దీప శివలింగ దీపాలను వెలిగించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి . అంతకుముందు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తన బృందంతో కార్తీక దీపాన్ని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆలయంలో జరుగుతున్న సేవలను ప్రశంసిస్తూ కమిటీ సభ్యులను అభినందించారు. నియోజకవర్గ ప్రజలకు శివుని ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం హిందూ కర్మల సత్రంకు నిర్మాన్నికి 12లక్షలు విరాళం ఇచ్చిన బక్తుడు జయవరపు రామచంద్రరావు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా అభినందిచిన, సేవల సహాయల స్ఫూర్తి దాయకమంటూ ఎమ్మెల్యే ప్రశంసించారు.

## సంకల్ప సేవా సమితి సహకారం



వినుకొండ మేజర్ న్యూస్ : స్థానిక తిమ్మాయపాలెం రోడ్డులో నివసించే పందిరి లక్ష్మి అనే నిరుపేద వృద్ధ మహిళను సంకల్ప సేవా సమితి సహకారంతో పట్టణానికి చెందిన సయ్యద్ కరిమున్ ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యవసర వస్తువులు, కూరగాయలను వితరణ చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు జిమ్ జానీ మాట్లాడుతూ నిలువ నీడలేని నిరుపేద వృద్ధ మహిళ దీన పరిస్థితి సంస్థ ద్వారా తెలిసిన వెంటనే స్పందించినటువంటి పట్టణానికి చెందిన సయ్యద్ కరిమున్ సహాయ సహకారాలు అందించి సంకల్ప సేవా సమితి ద్వారా సోమవారం నిత్యవసర వస్తువుల అందజేయడం జరిగిందన్నారు. ఇదేవిధంగా నియోజకవర్గంలో నిరుపేదలకు, నిస్సహాయులకు, అనాధలకు, సంస్థ ద్వారా తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సంకల్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న చల్లగుండ్ల శ్రీనివాస్



గురజాల, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలో సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తిరిగి ప్రారంభించిన పాదయాత్రలో గురజాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. జన ప్రభంజనం మధ్య యువగళం పాదయాత్ర పునః ప్రారంభం అయిందని అయన అన్నారు.

## భారీ అన్నదానం



వినుకొండ మేజర్ న్యూస్: పాత శివాలయం మార్కెట్ వద్ద గల ప్రసన్న రామలింగేశ్వర కోదండ రామ స్వామి దేవస్థానం కార్తీక పౌర్ణమి వేకువ జాము నుండి శేషు అయ్య ఆధ్వర్యంలో భక్తులు పెద్ద ఎత్తున శివునికి రుద్రాభిషేకాలు నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం భారీ అన్నదాని కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు మక్కిన మల్లికార్జున రావు పాల్గొని అన్నసంతర్పణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు కార్తీక మాసం ఎంతో భక్తి శ్రద్ధలతో నియమనిష్ఠలతో పూజల ఆచరిస్తారని ఆయన అన్నారు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొల్లిపర బాలసుబ్రమణ్యం పావనీదేవి వెంకటేశ్వర్లు సంపూర్ణమ్మ తిరుమలమ్మ కొండలు రెడ్డి వెంకటరత్నం గుడివాడ గురునాథం కోటేశ్వరరావు తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు అందజేశారు

## దాచేపల్లి మండలంలో ఎమ్మెల్సీ జంగా పర్యటన



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** దాచేపల్లి మండలంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి సోమవారం సుడిగాలి పర్యటన చేశారు. శ్రీనగర్ గ్రామంలో పర్యటించిన జంగా అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ గ్రామస్తులతో కాసేపు కూర్చొని ముచ్చటించారు. అనంతరం పొందుగల లో అక్కడ సర్పంచ్ హిమాంవలి అక్కడ పెద్దలతో మాట్లాడారు. స్థానికులు కొన్ని సమస్యలు ఆయన దృశ్యం తీసుకురావడంతో ఫోన్లో అధికారులకి సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. వైసిపి నాయకులు కార్యకర్తలుఉన్నారు.

## దాచేపల్లి 20 వార్డులో వై ఏపీ జగన్



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** దాచేపల్లి నగర పంచాయతీలోని 20వ వార్డులో వై ఏపీ జగన్ మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఇళ్ల దగ్గరికి వెళ్లి ఏమేమి పథకాలు వస్తున్నాయి... రాని వాళ్ళకి ఇంకా ఏమన్నా పథకాలు రావాలా అని అడిగి జగనన్న పాలన ఎట్లా ఉంది అని అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు 20వ వార్డు ఇన్చార్జి ముశ్యం వెంకటేశ్వర్లు రెండు కన్వీనర్ సయ్యద్ మౌలాలి గృహసారథులు కౌతువరపు కొండలు ముశ్యం శ్రీనివాసరావు ఆకురాతి జయదేవ్ సయ్యద్ జాను షేక్ అల్లాబక్షు వాలంటీర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

### 19వ వార్డులో



ఇరికేపల్లి లో 19వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా 19వ వార్డ్ ఇంఛార్జి గద్ధల కిరణ్ కుమార్ కార్యక్రమంపాల్గొని ప్రభుత్వ పథకాలు మరియు జగన్ ప్రభుత్వం పేదలకు చేస్తున్న ప్రభుత్వ పథకాలను వివరించడం పేదలకు మంచి జరగాలంటే మళ్ళీ జగనే రావాలని వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ సీపార రాణి మరియు గృహ సారథులు రంపొంగు క్రాంతి కిరణ్ మరియు పత్ర వెంకయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

### తంగెడలో...



దాచేపల్లి మేజర్ న్యూస్: దాచేపల్లి మండలం తంగెడ గ్రామంలో వై నీడ్ జగన్ కార్యక్రమంలో దాచేపల్లి మండల యూత్ అధ్యక్షుడు కాసర్ల. నరసింహారెడ్డి, గ్రామ ఇంఛార్జ్ లు అరేకట్ల మల్లారెడ్డి గారు, దేవండ్ల. వీరస్వామి గారు, ఉప్పుతళ్ళ.నరసింహ రావు గారు ,గ్రామ సర్పంచి,కొత్తపల్లి. కాశయ్య గారు, సచివాలయ కన్వీనర్లు పొసా.వెంకటేశ్వర్లు, వాలంటీర్లు పాలుగోనడం జరిగింది.

## స్పందన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలో 24 గంటల్లో , 48 గంటల్లో పరిష్కరించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈఆర్వోలు, ఏఇఆర్ఓలు ఫారం 6,7 మరియు 8 కి సంబంధించి క్లయిమ్స్ మరియు అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలన్నారు. మొదటి దఫాలో 5 లక్షల ఇళ్ళు పూర్తి చేసుకున్న గృహాలను ప్రారంభించుకున్న విధంగానే త్వరలో పూర్తి చేసుకున్న మరో 5 లక్షలు గృహాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని అందుకు తగ్గట్లు జిల్లాలో పూర్తి అయిన ఇళ్లను పరిగణనలోకి తీసుకొని అక్కడ ఇతర మౌళిక సదుపాయాల కల్పన పూర్తి చేయాలన్నారు. వార్తా పత్రికల్లో వచ్చే అడ్వర్స్ న్యూస్ పై సంబంధిత అధికార్లు రిజాయిండర్లు సంబంధిత వార్తా పత్రిక యాజమాన్యానికి డిపిఆర్ఓ ద్వారా తప్పక పంపుతు సదరు కాపీని కలెక్టరేట్ కు కూడా సమర్పించాలని తెలిపారు. సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి పేర్లు నమోదు చేసుకునేందుకు ఆన్లైన్ పోర్టల్ ఈ రోజు నుండి ప్రారంభించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ , మెప్మా , హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు వెంకటనారాయణ, వేణుగోపాల్ , సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్.ఈ సురేశ్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యాన శాఖాధికారి బి. రవీంద్ర , సిపిఓ శేషశ్రీ, సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మీ, డిఈఓ శైలజ, ఐసీడీ ఎస్ పీ.డీ ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రూ.11.58 లక్షలు పురుగు మందులు సీజ్

## రెంటచింతల మండలం పసర్లపాడు అధికారుల తనిఖీలు



**రెంటచింతల ,మేజర్ న్యూస్:** రెంటచింతల మండలం, పశర్లపాడులో లక్ష్మీ ప్రసన్న ఫెర్టిలైజర్స్, విఘ్నేశ్వర ఫెర్టిలైజర్స్ షాపులలో అనుమతులు లేకుండా, రికార్డ్స్ లేకుండా పురుగు మందులు, ఫెర్టిలైజర్స్ అమ్ముచున్నారన్న సమాచారంతో సోమవారం విజిలెన్స్ అధికారులు నిర్వహించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశము మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు గారి పర్యవేక్షణలో ఈ దాడులు చేశారు.ఈరోజు రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు పల్నాడు జిల్లా రెంటచింతల మండలం, పశర్లపాడు లో లక్ష్మీ ప్రసన్న ఫెర్టిలైజర్స్, విఘ్నేశ్వర ఫెర్టిలైజర్స్ షాపులలో తనిఖీలు చేయగా కొన్ని ఫెర్టిలైసెర్స్ పెస్టిసైడ్ బయో స్టిములెంట్స్ స్టాక్ కు సంబంధించిన వివరాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేశారు. మొత్తం రూ. 11,58,627/- విలువ గలిగిన 8.25యం.టి.,ఫెర్టిలైసెర్స్ /134.6 లీటర్ల పెస్టిసైడ్స్ / 91.5 లీటర్స్ బయో స్టిములేంట్స్‌కు అమ్మకాలను నిలుపుదల చేశారు. తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ రామ చంద్రయ్య, స్థానిక వ్యవసాయ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి : జిల్లా కలెక్టర్ వేణుగోపాల్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రైతులు సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారి భూసమస్యల పరిష్కారం కోసం రెవెన్యూశాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చట్టారని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.లంకభూములు సాగు చేసుకుంటున్న రైతులకు సోమవారం సాయంత్రం కొల్లిపర మండలంలోని బొమ్మువానిపాలెం గ్రామ సచివాలయం వద్ద జరిగిన లంక భూముల హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ తో కలసి పాల్గొన్నారు. కృష్ణానది లంక భూములను 20 ఏళ్లకు పైగా సాగుచేసు కుంటున్న అన్నవరం, బొమ్మువానిపాలెం, తూములూరు, పాతబొమ్మువానిపాలెం గ్రామాలకు చెందిన 400 మంది రైతులకు 200 ఎకరాల 21 సెంట్లకు హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగానికి సంబంధించిన అన్ని రకాల భూముల సమస్యలను పరిష్కరించటం రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఇదే ప్రథమమని, రెవెన్యూ విభాగం చరిత్రలో ఇన్ని సంస్కరణలు మునుపెన్నడూ జరగలేదన్నారు. రైతుల ఇబ్బందులు తెలిసిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్ని రకాల సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని గుర్తుచేశారు. మండల కేంద్రాలకు వెళ్లే పనిలేకుండా గ్రామాల్లోనే సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిన ఫలితంగా చాలావరకు సమస్యలు తగ్గిపోయాయని చెప్పారు. భూవివాదాలకు ఆస్కారం లేనివిధంగా భూముల రీసర్వే రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతోందని చెబుతూ జిల్లాలో ఇప్పటికే 40 గ్రామాల్లో సర్వేపూర్తిచేసిన రైతుల సమక్షంలో ప్రభుత్వ ఖర్చుతో హద్దురాళ్లను ఏర్పాటుచేసినట్టు చెప్పారు. నిషేధిత భూముల జాబితాలో చేరిన చుక్కల భూముల సమస్య, 21ఏ నిషేధిత జాబితాలో చేరిన భూముల సమస్యలను పరిష్కరించినట్టు తెలిపారు. ఈ క్రమంలో లంక భూముల సాగు రైతులకు సబ్ డివిజన్ చేసి అయిదేళ్ల కాలపరిమితితో హక్కులను కల్పిస్తూ అడంగల్, ఎఫ్ఎంబీలతో సహా సర్టిఫికెట్లను పంపిణీ చేయటం గొప్ప విషయ మన్నారు. శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగుచేస్తున్న 17,768 మంది రైతులకు 9,064 ఎకరాలకు పట్టాల పంపిణీ జరుగుతోందన్నారు. కృష్ణానది లంక భూముల్లో దశాబ్దాలుగా సాగుచేసు కుంటున్న భూములకు పట్టాలను ఇప్పించాలని రైతాంగం ఏళ్లుగా కోరుతున్నా సాకారం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి మండల ఛైర్మన్ బొమ్ము శ్రీనివాసరెడ్డి కొల్లిపర ఎంపీటీసీ తూమాటి భీమారాణి, ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, ఎంపీడీవో వి విజయలక్ష్మీ, తహశీల్దార్ జి.నాంచారయ్య, తెనాలి మార్కెట్ యార్డు ఛైర్మన్ అవుతు సీతనగేష్ రెడ్డి, అన్నవరపులంక గ్రామ సర్పంచి తోడేటి రాజేశ్వరి, , బొమ్మువానిపాలెం గ్రామ సర్పంచి కొల్లి రజని, ఎంపీడీవో వి. విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా వైసీపీ ప్రయోగాల కూర్పు

(మొదటి పేజీ తరువాయి)

ఆపరేషన్ ఆకర్షకు తెరతీశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే కాకుండా పల్నాడు జిల్లాలో కూడ మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు సమాచారం అందుతోంది. పల్నాడును వైసిపి కంచుకోటగా మార్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ద్విముఖ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తొలుత ఆపరేషన్ ఆకర్ష. ఇప్పటికే సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డిని పార్టీలోకి తీసుకు వచ్చారు. తాజాగా మాచర్ల నియోజకవర్గం టిడిపి మాజీ ఇన్‌చార్జు కొమ్మారెడ్డి చలమారెడ్డి కూడా సోమవారం తన అనుచరులతో వైసిపిలో చేరారు. రానున్న కాలంలో మరి కొంత మంది వివిధ పార్టీ నాయకులు వైసిపిలో చేరే అవకాశం ఉందని పార్టీ వర్గాలు ద్వార తెలుస్తోంది. రానున్న ఎన్నికల్లో నలుదిశలా దిగ్బంధనం చేసి విజయంసాధించాలని చూస్తోంది.కాగా,గెలుపు కోసం వ్యూహాత్మకంగా పావులు కదుపుతోన్న టిడిపి,జనసేన వ్యూహానికి వైసిపి అధినేత జగన్ ప్రతి వ్యూహం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. 2019 ఎన్నికల్లో కొత్త, యువనేతలను రంగంలోకి దించి అఘండ విజయాన్ని నమోదు చేసుకున్న నేపథ్యంలో 2024లో మరో వ్యూహాన్ని అమలు చేసి విజయం సాధించాలన్న పట్టుదలతో వ్యూహాత్మకంగా వెళుతున్నారు.సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకుని ఎక్కడ ఏ సామాజిక వర్గం అధికంగా ఉంటుందో ఆయా నియోజకవర్గాలలో సదరు సామాజిక వర్గంకు చెందిన బలమైన నేత ను రంగంలోకి దించాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.ఉమ్మడి గుంటూరు జిల్లాలో 17 నియోజకవర్గాలు ఉంటే వాటిలో పల్నాడు ప్రాంతానికి సంబంధించి 7 నియోజకవర్గాలు ఉన్నాయి. పల్నాడు నియోజకవర్గాలకు సంబంధించి సర్వేల రిపోర్టులే కాకుండా స్థానిక నేతల రిపోర్టులను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేయాలన్న నిర్ణయంలో ఉన్నట్లు తెలుస్తోంది.అయితే ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేల మార్పు విషయంలో ఒక ప్రణాళికను తయారు చేసుకున్నట్లు సమాచారం అందుతోంది. ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తు వేసే ప్రక్రియలో భాగంగా అభ్యర్థులును రంగంలోకి దించాలన్న యోచనతో వైసిపి అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది.

**బీసీ అభ్యర్థులను రంగంలోకి దించే ఎత్తుగడ:**

రానున్న ఎన్నికల్లో బీసీల ఓట్లు ప్రాధాన్యత సంతరించుకున్న నేపథ్యంలో బీసి అభ్యర్థులను రంగంలోకి దించే ఎత్తుగడకు వైసిపి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది.ఇప్పటి వరకు బీసిలు తమ వైపే ఉన్నారన్న భావనతో టిడిపి బిసి వర్గానికి చెందిన పుత్తా మహేష్ యాదవ్‌ను రంగంలోకి దించాలని ప్రయత్నాలు చేసింది. అయితే మాజీ ఎంపి రామఅయపాటి సాంబశివరావు అభ్యంతరం వ్యక్తం చేయడంతో పుట్టా మహేష్‌యాదవ్ అభ్యర్థిత్వం పెండింగ్‌లో ఉన్నట్లు తెలుసోంది.దీనిని పరిగణలోకి తీసుకుని వైసిపి అధినేత వ్యూహాత్మకంగా నర్సరావుపేట పార్లమెంట్ ,అసెంబ్లీ నియోజకవర్గాలలో బీసీ సామాజిక వర్గంకు చెందిన నేతలను రంగంలోకి దించాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం అందుతోంది.ముందుగా నర్సరావుపేట ఎంపిగా ఉన్న లావు కృష్ణదేవ రాయలును గుంటూరు పార్లమెంటుకు మార్చి నర్సరావుపేట పార్లమెంటుకు బిసి అభ్యర్థిని రంగంలోకి దించాలని చూశారు.అయితే కృష్ణదేవరాయలు గుంటూరుకు వెళ్ళనని స్పష్టం చేయడంతో అసెంబ్లీ అభ్యర్థులను మార్చాలన్న యోచనలో ఉన్నట్లు సమాచారం అందులోంది. ఇందులో భాగంగా నర్సరావుపేట పార్లమెంటు నియోజకవర్గంలో రెండు నియోజకవర్గాలకు బీసీ అభ్యర్థులను దించే యోచలో ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆపరేషన్ ఆకర్షతో ప్రత్యర్థుల నైతిక స్థైర్యాన్ని దెబ్బకొట్టే వ్యూహం:**

మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఆపరేషన్ ఆకర్ష వ్యూహాన్ని అమలు చేయాలని వైసిపి అధిష్టానం నేతలకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ మేరకు ఇప్పటికే ప్రత్యర్థి పార్టీలకు చెందిన కొంత మంది పనిచేసే నేతలను రహస్యంగా కలుసుకుని వైసిపిలో చేర్చుకోవడానికి ముహూర్తాన్ని ఖరారు చేసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. రానున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరిగే అవకాశం ఉన్నందున ఏ చిన్న అవకాశం వచ్చిన వదిలి పెట్టవద్దని ఇందులో ప్రత్యర్థులకు అవకాశం ఇవ్వవద్దని కూడా అధిష్టానం సూచించినట్లు తెలుస్తుంది.మొత్తం మీద 2024 ఎన్నిలల్లో విజయమే అక్ష్యంగా ప్రధాన పార్టీలు పోటీ పడుతోన్న నేపథ్యంలో ఒకరిపై ఒకరు వ్యూహాత్మక అడుగులు వేస్తూ పై చేయి సాధించాలన్న భావనలో ఉన్నట్లు తెలుస్తుంది.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



వినుకొండ మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీనివాస నగర్ నందు గల అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు కార్తీక పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. సోమవారం తెల్లవారుజామున స్వామివారికి సుందరంగా విశేష పూల అలంకారాలు ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా శివలింగం మరియు వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమలకు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలతో అలంకరించారు. మధ్యాహ్నం అర్చకులు. శ్రీనివాసులు శ్రావణ కుమార్, ఆధ్వర్యంలో దంపతులు పాల్గొని సామూహిక. రమా సహిత, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు రెడ్డి. బంగారయ్య , మాట్లాడుతూ డిసెంబర్ 12 అమావాస్య రోజు పోలీ స్వర్గం నిర్వహించబడును అని తెలిపారు. కార్యక్ర మంలో అచ్యుత. కృష్ణ సుబ్బారావు, కాళ్ళ. రామకోటేశ్వరరావు, తదితరులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : చిలకలూరిపేట పట్టణంలోని కళామందిర్ సెంటర్ వద్ద గల పూనూరు బస్ స్టాప్ వద్ద శుక్రవారం ఉదయం పట్టణంలో భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్న కన్ని దేవి సుబ్బారావు అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు.. విషయం తెలుసు కున్న పట్టణ ఎస్సై సిహెచ్ సురేష్, అర్బన్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జిసిహెచ్ శ్రీనివాసరావు, పోలీసులు ఏ శ్రీరాములు, బి బోసు బాబు, వి నారాయణ రావు, మున్సిపల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతి చెందిన వ్యక్తికి కుటుంబ సభ్యులు ఎవరు లేరని నిర్ధారించుకున్న తర్వాత మ్యాక్స్ నైన్ న్యూస్ ఛానల్ యాజమాన్యానికి సమాచారం అందించారు. సుబ్బారావు గత కొంతకాలంగా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించడం జరిగినది. అనారోగ్యం కారణం వల్ల దిక్కుతోచని పరిస్థితులలో భిక్షాటన చేస్తూ చనిపోయారు. స్పందించిన చీఫ్ ఎడిటర్ బొంత భగత్ సింగ్, టౌన్ రిపోర్టర్ అన్నపరెడ్డి సుదర్శన్, ఆర్ఎంపి వైద్యులు యవహన్ లు కలిసి మృతి చెందిన వ్యక్తికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు అంబులెన్స్ డ్రైవర్ వేణు, మున్సిపల్ సిబ్బంది షేక్ యాసిన్, శ్రీను స్వచ్ఛందంగా సహకరించారు. ఈ సందర్భంగా బొంత భగత్ సింగ్ మాట్లాడుతూ సమాజంలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మానవత్వంతో స్పందించాలని కోరారు. ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు మ్యాక్స్ నైన్ న్యూస్ ఛానల్ సిద్ధంగా ఉంటుందన్నారు.

## ఎరువులు షాపులపై దాడులు



పశర్లపాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పశర్లపాడు గ్రామంలో పురు గుమందుల షాపులపై శ్రీ లక్ష్మీ ప్రసన్న, విఘ్నేశ్వర షాపులో తనిఖీ లు నిర్వహించారు, బయో పురుగు మందులు, ఎరువులు విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ గుంటూరు యూనిట్ అధికారులు, ఎం ఏ ఓ దాడులు నిర్వహించారు, బయో పురుగు మందులకు సర్టిఫికెట్లు లేవు బీఫామ్ లేదు వాటిని తనిఖీ చేశారు మధ్యవర్తి పేరుతో 502968 రూపాయలు విలువైన 134.6 లీటర్ల పురుగుమందులు స్వాధీనం చేసుకున్నారు, 482759 రూపాయలు విలువ గల 8.259 విలువ 91.5 విలువల వాటికి నోటీసులు జారీ చేయాలని మేము ఎంఈఓ కి తెలిపారు, ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఏవో కె రమణ కుమార్, ఎస్ఐ ఎం రామచంద్రారెడ్డి, రెంటచింతల ఏవో బ్రహ్మరెడ్డి, పాల్గొన్నారు.

## దాసునాయన మఠంలో ప్రత్యేక పూజలు

నాదెండ్ల , మేజర్ న్యూస్ : మండలంలోని గణపవరంలో ఉన్న ఆచల దాసునాయన మఠంలో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి.ఉదయం నుండే భక్తులు హాజరై పూజలు జరిపారు. ఆదివారం రాత్రి దేపాలు వెలిగించి దీప పూజ చేశారు. ఇందులో భాగంగా 500 మందికి అన్నదానం చేశారు. ఆలయ ప్రాంగణంలో మారేడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మఠాధిపతి కాటారు దాసు నాయన మాట్లాడుతూ ప్రతి నెల పూర్ణమి రోజున పూజా కార్యక్రమాలు, భజనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, పలు ప్రాంతాల నుండి వచ్చిన ఆధ్యాత్మిక గురువులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో 50కుటుంబాలు చేరిక



వినుకొండ మేజర్ న్యూస్: మండలం లోని రామలింగాపురం గ్రామానికి చెందిన 50కుటుంబాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నియోజకవర్గ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను అధ్యక్షతన జనసేన పార్టీలో చేరటం జరిగింది.వీరందరికీ నియోజకవర్గ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నాగశ్రీను మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అయిపోయే పరిస్థితి వచ్చింది,రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావటం కోసం ప్రజలు ఎదురుచూస్తు న్నారు, ఇన్ని కుటుంబాలు ఈరోజు పార్టీలోకి రావటం, మరి ముఖ్యంగా మహిళలు పవన్ కళ్యాణ్ పై ఇంత అభిమానం చూపిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది వారికి ఎప్పుడు ఏ కష్టం వచ్చిన పార్టీ తరుపున అండగా ఉంటామని చెప్పారు.అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కూడా పార్టీ బలోపేతమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేయాలి అని అన్నారు. కార్యక్రమంలో బట్టగిరి శ్రీను, బట్టగిరి వెంకటేశ్వర్లు,బట్టగిరి యోగయ్య,బట్టగిరి నరేంద్ర, మల్లెల యోగేశ్వరారావు,మల్లెల నాగేశ్వరరావు, ధరణికోట అంజి,ధరణికోట నరసయ్య,శెట్టి పెద్ద చెన్నయ్య, శెట్టి వెంకటేశ్వర్లు,శివాజీ వెంకటేశ్వర్లు, గుడిపాటి ఏడుకొండలు,బత్తిని వెంకటసుబ్బయ్య కోళ్ల చిన్ని , లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రమణ రావు , నియోజకవర్గం అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు, శావల్యాపురం మండల అధ్యక్షులు అడపాల అనిల్ కుమార్ , పట్టణ అధ్యక్షులు పఠాన్ యూసఫ్, వినుకొండ మండల ఉపాధ్యక్షులు గండికోట మణికంఠ, నూజెండ్ల మండలం ఉపాధ్యక్షులు పసుపులేటి రాజబాబు, ప్రోగ్రాం కమిటీ మెంబర్ యాదాల వెంకటేష్, చిరంజీవి తిరుమల నాగరాజు, అయ్యప్ప, రోహన్ నాయక్, కోళ్ల రామాంజి, శ్రీకాంత్, తదితరులు వీర మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ 54 వ వార్షికోత్సవ వేడుకలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ఏరిస్ ఆగ్రో లిమిటెడ్, ముంబయి వారు గత 54 సంవత్సరాలుగా అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్సిటీ వారి సహకారంతో చిలేటెడ్ టెక్నాలజీతో భారతదేశంలో అగ్రగామిగా ఉన్న ఆగ్రోమిన్, చిలమిన్ మొదలగు ప్లాంట్ న్యూట్రిట్స్ తయారుచేయు ఉత్పత్తుల కంపెనీ. ఈ కంపెనీ వారి ప్లాంటోమైసిన్ తో పాటు 82 రకము ల సూక్ష్మ పోషక పదార్థముల ఉత్పత్తులను తయారుచేసి రైతులకు అందుబాటు ఇచ్చిన ఘనత ఏరిస్ కంపెనీ వారిదని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. సోమవారం ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ ముంబయి సంస్థ ను స్థాపించి 54 సంవత్సరాలు



పూర్తి చేసుకున్న సందర్భంగా.. అబ్బూరు, కంకణాలపల్లి, పరివర్తన, వృద్ధాశ్రమం పలుచోట్ల అన్నదానం కార్యక్రమం నిర్వహించారు... భారతదేశం అంతటా సుమారు 25 లక్షల మంది పేదలకు పేద ప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్- ప్రెసిడెంట్ సౌత్ రీజినల్ జయదీప్ సుబ్రహ్మణ్యం, రీజినల్ మేనేజర్ ఎన్ వి రత్తయ్య మాట్లాడు తూ...రైతులకు మేలు చేసే న్యూట్రిన్స్ ఉత్పత్తుల ను తయారు చేయడంలో ఏరిస్ కంపెనీ ముందంజ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో వి వెంకటేశ్వరరావు, సుందర్ రాజు, వేణుగోపాల్ రెడ్డి, హనుమంతరావు, పాల్గొన్నారు.

# అమరేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



పెదకూరపాడు మేజర్ న్యూస్ : పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ బాల చాముండికా సమేత శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం పౌర్ణమి సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమము నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పెద్దకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకర్రావు ఆయన సతీమణి వసంతకుమారిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటి దీపోత్సవం కార్యక్రమం లో పాల్గొన్నారు.మరియు పంచ హారతి, తెప్పోత్సవం, జ్వాలా తోరణం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ శివ పార్వతి ఆశీస్సులతో తెలుగు ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో చల్లగా ఉండా లని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక సోమవారం వేడుకలు



పెద్దకూరపాడు మేజర్ న్యూస్: మండల పరిధిలోని 7 5 తాళ్లూరు ,అబ్బురాజుపాలెం పెద్దకూరపాడు, గారపాడు, హుస్సేన్ నగరం, బలుసుపాడు, మూసాపురం వివిధ గ్రామాలలో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర భ్రమరాంబికా సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాలలో కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం మహిళా భక్తులు పుణ్య స్నానం ఆచరించి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ దేవాలయాలలో తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం సంస్కృతి కార్యక్రమాలు భజన వలి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు నుదురుపాడు హనుమంతరావు శర్మ హరినాథ్ శర్మ ఆంజనేయ శర్మ తూములూరి శేషాచలపతి శర్మ పాల్గొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా వట్టెపు నాగేశ్వరరావు



దాచేపల్లి మేజర్ న్యూస్: యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా దాచేపల్లి కి చెందిన వట్టెపు నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం చిల్లగుల్ల గార్డెన్స్ లో జరిగిన పల్నాడు జిల్లా యూత్ జిల్లా సమావేశంలో ఎంపిక జరిగింది. ఉపాధ్యాయుల సమస్యలపై పట్ల మంచి అవగాహన ఉండటమే కాకుండా తక్షణమే స్పందించే గుణం ఉందని పలువురు నాగేశ్వరావు కొనియాడారు. జిల్లా కార్యదర్శిగా నాగేశ్వరావు ఎన్నికవ్వటం పట్ల పలు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## పాదయాత్ర బృందానికి స్వాగతం పలికిన యువనేత విడదల గోపీనాథ్




చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలంటూ శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి తిరుమల వరకు చేపట్టిన పాదయాత్ర సోమవారం చిలకలూరిపేటలోకి ప్రవేశించింది. వైసిపి యువ నాయకులు విడదల గోపీనాథ్ వారిని స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్ల కాలంలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి అడుగడుగునా పాదయాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు వున్నారు

# కార్తీక సోమవారము కాకాని శివాలయము భక్తులతో కిటకిట



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో కార్తీక సోమవారము పౌర్ణమి తిథి భక్తులతో కిటకిటలాడినది. వేకువజామునే భక్తులు యజ్ఞాల బావి వద్ద కార్తీకమాస స్నానము అచరించి భక్తి ప్రపత్తులతో దేవాలయము ప్రదక్షిణలు చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకొని విశేష పూజ అభిషేకములు చేసినారు. భక్తులు శ్రీ స్వామి వారికి ప్రభలతో వచ్చి మ్రొక్కుబడులు తీర్చు కున్నారు. ఆలయ ప్రాంగణములో కార్తీక మాస దీపారాధనలు చేసుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యము కలుగ కుండ దేవాలయ ఆలయ కార్యనిర్వహణా ధికారి, పాలకమండలి ఛైర్మన్ మరియు సభ్యులు ఏర్పాటు పర్యవేక్షించినారు. ప్రత్యేక క్యూల్కెనుల ద్వారా భక్తులకు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దర్శనము తర్వితగతిన జరిగినది. సోమవారము ఉదయం గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాలరెడ్డి దంపతులు దేవస్థాన మునకు విచ్చేసినారు. ఆలయ సహాయ కమీషనరు యన్.శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మి శెట్టి శివ శంకరరావు, పాలకండలి సభ్యులు గౌరవ కలెక్టరు దంపతులకు ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ మేళతాళములతో సాదర స్వాగతము పలికినారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, కుంకుమ పూజలలో గౌరవ కలెక్టరు దంపతులకు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధన చేసుకున్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశ్వీరవచనము అనంతరము కలెక్టరు దంపతులకు శ్రీస్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి శ్రీ స్వామి వారి ప్రసాదములను ఆలయ సహాయక మీషనరు పాలకమండలి ఛైర్మన్ అందజేసినారు.

# గుంటూరు నగరంలో కాలుష్య రహిత అభివృద్ధికి చర్యలు : కీర్తి చేకూరి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో కాలుష్యరహితంగా అభివృద్ధి పనులు చేపట్టడానికి యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రీయల్ డవలప్మెంట్ ఆర్గనైజేషన్ (యునిడో) సహకరిస్తుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో యునిడో ప్రతినిధులు కమిషనర్ ని కలిసి యునిడో సహకారంతో నగరంలో చేపడుతున్న పనుల పై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలుష్యరహిత నగరంగా గుంటూరు నగరాన్ని మార్చుకోవడంలో యునిడో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫండ్ (జిఈఎఫ్) ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. యునిడో సంగంజాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ఫండ్స్ మంజూరు చేసిందని, సదరు పనులు చివరి దశకు వచ్చాయని, త్వరలో గ్రిడ్ అనుసంధాన పనులు కూడా చేస్తామన్నారు. నగరంలో ఇంటింటి చెత్త సేకరణకు కేటాయించిన ఈ-ఆటోల పనితీరును కూడా యునిడో పరిశీలిస్తుందన్నారు. యునిడో సహకారం వలన రానున్న కాలంలో గుంటూరు నగరం స్వచ్ఛ నగరంగా, కాలుష్యరహిత నగరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం యునిడో బృందం సంగంజాగర్లమూడి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానల్స్ ని, క్షేత్ర స్థాయిలో ఈ-ఆటోల పనితీరుని, చార్జింగ్ పాయింట్స్, నాయడుపేట జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లను పరిశీలించారు. కార్యక్రమంలో వాషింగ్టన్ డిసి సీనియర్ ఎవల్యూషన్ ఆఫీసర్ నీరజ్ కుమార్ నేగి, పిపిపి స్పెషలిస్ట్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్ బర్గర్, యునిడో ప్రాజెక్ట్ డాక్టర్ నందపాల్ సింగ్, పి.వి.రమణారావు, నగరపాలక సంస్థ ఎస్.ఈ. భాస్కర్, ఈఈ కొండారెడ్డి, డి.ఈ.ఈ. హనీఫ్, ఏ.ఈ. దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# కార్ కేర్ గ్యారేజ్ నీ ప్రారంభించిన మన్నవ



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని ఎస్బిఎన్ కాలనీ లో షేక్. ఎండి ఇమామ్ బాషా నూతనంగా ఏర్పాటు చేసిన ఆటోమెటివ్ కార్ కేర్ గ్యారేజ్ నీ. సోమవారం ప్రారంభించారు. నప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరై ఆటోమెటివ్ కార్ కేర్ గ్యారేజ్ ని రిబ్బన్ కట్ చేసి లిటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ. ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుంటుపల్లి శేషగిరిరావు, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆడకా శ్రీనివాస్, ఆలా విజయ్ కుమార్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ బాజీ, టీడీపీ నాయకులు మన్నవ రఘు, షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిలో ఘనంగా జంగాల సాంబశివరావు(జె.ఎస్.ఆర్)పుట్టినరోజు వేడుకలు



తాడేపల్లి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, మారుతి ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు పుట్టినరోజు వేడుకలు సోమవారం పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉండవల్లి లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చిగురు అనాధ ఆశ్రమంలో చిన్నారులకు బ్రేక్ ఫాస్ట్ అందజేశారు. అలాగే జంగాల సాంబశివరావు నివాసంలో 25 మంది రిక్షా కార్మికులకు ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం తాడేపల్లి పట్టణ టిడిపి కార్యాలయం వద్ద సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో జంగాల సాంబశివరావుకు పలువురు తాడేపల్లి పట్టణ రూరల్ టిడిపి నాయకులు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు,కొమ్మ రెడ్డి కిరణ్,ధారా దాసు, దానబోయిన సుందర్రావు యాదవ్, వడ్డేశ్వరపు స్టాలిన్, జంగాల వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగుర మహాలక్ష్మి, సైకం నీలిమాదేవి,కాటాబత్తుని నిర్మల,బొర్రా కృష్ణ వందన, షేక్ నాగుల్, షేక్ ఖాసిం బాబు, ఎస్సీ సెల్ నాయకులు చొప్పర బుల్లిబాబు, జనసేన నాయకులు పెద్ది శెట్టి వేణు, పోకల శివయ్య, మేడూరి సూరిబాబు, ప్రసాదు, కే శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు, ఈ పూరి బాబు,షేక్ కాలేశా,తాళ్లూరి శివ,కంచర్ల రంగారావు,గనికి అనిత, పిచ్చయ్య, శంకరు, పెంచలయ్య, కుసుమ, కోగంటి కోటేశ్వరరావు, నాగుల్ మీరా, కృష్ణవేణి, లింగం శెట్టి కిషోర్, జ్యోతి బస్, అడప నరేష్, నవీన్ రాజా,లత, లీలా, గోపాల రావు, పలువురు టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా "అవోపా" కార్తీక వనసమారాధన వేడుకలు




గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక సంగడి గుంటలోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని గుంటూరు "అవోపా" ఆధ్వర్యంలో వనసమారాధన వేడుకలు ఉల్లాసంగా జరిగాయి.అధ్యక్షులు సి.ఎ కే.వి బ్రహ్మం పర్యవేక్షణలో జరిగిన సామూహిక సత్యన్నారాయణ వ్రతంలో యాభై మంది దంపతులు పాల్గొన్నారు.తొలుత 'గో పూజా'కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రోఫిషనల్స్ కుటుంబ సభ్యులు ఆటపాటలతో సందడి సందడిగా గడిపారు.కార్తీక మాస సందర్భంగా జరిగిన వన భోజనాలలో కుటుంబ సమేతంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర అధ్యక్షులు తటవర్తి రాంబాబు, మహిళా విభాగం చైర్మన్ నిర్మల,కార్యదర్శి వెచ్చా రాధాకృష్ణయ్య,కోశాధికారి మహంకాళి శ్రీనివాసరావు,మహిళా విభాగం చింతా కల్పన, నాళం కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష దీపోత్సవం



లాలుపురం (గుంటూరు రూరల్), మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు లాలుపురం శివాలయం, శ్రీ శాంకరి మాత ఆలయం, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్ష దీపోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు దీపోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: స్థానిక బృందావన్ గార్డెన్స్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలోని పద్మావతి కల్యాణమండపం వేదికగా సోమవారం ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు మాధవాచారి బృంద వేదమంత్రాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో సామూహిక సత్యనారా యణ స్వామి వ్రతాలు జరిగాయి.విశేషంగా పాల్గొన్న సువాసినులతో. ఆలయ అర్చకులు కృష్ణ సత్యనారాయణస్వామి విశేషాలను,కథలను భక్తులకు భావయుక్తంగా వివరిస్తూ వ్రతాలను నిర్వహించారు. వ్రత విశేష హారతి,మంత్ర పుష్పం అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# స్పందన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారించి వెంటనే పరిష్కరించాలి



గుంటూరు మేజర్ న్యూస్ : స్పందన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారించి వెంటనే పరిష్కరించాలని జిల్లా నేర విభాగం ఏఎస్పి శ్రీనివాసరావు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం స్పందన ఫిర్యాదుల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక నేరాలు తదితర సమస్యలపై పలువురు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నేర విభాగం డిఎస్పి ప్రకాష్ బాబు, ట్రాఫిక్ డిఎస్పీ బాల సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జి యజమానులు నిబంధనలు పాటించాలి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: లాడ్జి యజమానులు, నిర్వాహకులు చట్టపరమైన నిబంధనలను పాటించాలని కొత్తపేట సిఐ అన్వర్ భాషా సూచించారు. గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్లో సోమవారం ఆయన రేంజ్ ఐజి పాల రాజు ఆదేశాల మేరకు లాడ్జి నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రిజిస్టర్ మెయిన్ టైన్ చేయాలని చెప్పారు. సదరు రిజిస్టర్ నందు రూమ్ లో అద్దెకు ఉండేవారి వివరాలు నమోదు చేయాలని, తప్పనిసరిగా వారి అడ్రస్ ప్రూఫ్ లు తీసుకోవాలని చెప్పినారు. మైనర్ లకు ఎట్టి పరిస్థితులలోను రూమ్ లు ఇవ్వరాదని అన్నారు. లాడ్జిల్లో ఎవరైనా సంఘవిద్రోహ శక్తులు ఉన్నట్లు అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. లాడ్జి లను ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నడపరాదు అని, అలా నిర్వహించినట్లు తెలిసిన ఎడల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ ఈ సందర్భంగా తెలియజేశారు.

## వాలంటరీల వ్యవస్థపై జనసేన అధినేత చేస్తున్న వ్యాఖ్యలు హేయం... కత్తెర



తాడికొండ మేజర్ న్యూస్ : వాలంటరీల వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలను తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ ఖండించారు ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో సైతం వాలంటీర్లు స్పందించారని పవన్ కళ్యాణ్ ఏనాడు అయినా కరోనా సమయంలో స్పందించారా అని నిలదీశారు చంద్రబాబు ఏజెంటు కోవర్టుగా ఆయన పల్లకి మోసే వ్యక్తిగా పవన్ కళ్యాణ్ పేరు ప్రఖ్యాతలు సంపాదించారని వ్యాఖ్యానించారు పవన్ కళ్యాణ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు పవన్ కళ్యాణ్ కు ఒక సిద్ధాంతం అంటూ ఏమీ లేదని విమర్శించారు పవన్ కళ్యాణ్ కు ఎవరు ప్యాకేజీ ఇస్తే వారి తరఫున మాట్లాడతారని విమర్శించారు గంటకో పార్టీ పూటకో పార్టీ కి మద్దతు ఇస్తూ షూటింగ్ లేని సమయంలోనే బయటకు వచ్చి ప్రజలను రెచ్చగొడతాడని ఎద్దేవా చేశారు ప్రజల సంక్షేమం కోసం ఎంతో పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని విమర్శించటమే ధ్యేయంగా పవన్ కళ్యాణ్ పెట్టుకున్నాడని అన్నారు పవన్ కళ్యాణ్ మాటలు నమ్మవద్దని సూచించారు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఇద్దరు ఒకటేనని రుజువైందని తెలిపారు రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీ ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మరల ప్రభుత్వం ఏర్పడుతుందని జోష్యం చెప్పారు

## నిబంధనలు పాటించని వాహనాలు సీజ్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: నిబంధనలు పాటించని పలు వాహనాలను సోమవారం ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేశారు. రేంజ్ ఐజి పాల రాజు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి బాలసుందర్రావు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించా రు. ఈ సందర్భంగా సి- బుక్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు లేని సుమారు 100కు పైగా ఆటోలు, ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అనంతరం వాటిని పోలీస్ ప్యారెడ్ గ్రౌండ్ కి తరలించారు. రవాణా శాఖ అధికారులు వాహనాల పత్రాలు పరిశీలించి అపరాధ రుసు%శీ% విధిం చారు. ఈ సందర్భంగా వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని డిఎస్పి బాల సుందర్రావు సూచించారు. పత్రాలు సక్రమంగా లేకుంటే రోడ్లపై భయం భయంగా వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. అన్ని రకాల పత్రాలు వాహన యజ మానులు కలిగి ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, అలాగే వారు నడప రాదని వివరించారు. కార్యక్రమంలో ఈస్ట్, వెస్ట్ ట్రాఫిక్ సిఐలు కోటేశ్వ రరావు, శ్రీనివాసరావు, రవాణా శాఖ ఎం వి ఐ మల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన ఘనత జగన్‌రెడ్డిదే



మంగళగిరి మేజర్ న్యూస్: జగన్ ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇదేంటని ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారని మంగళగిరి నియోజకవర్గ టీడీపీ బీసీ నాయకులు పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో సోమవారం బీసీలపై జరుగుతున్న దాడులపై నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అధ్యక్షతన 'బీసీల వెన్నువిరుస్తున్న జగన్‌రెడ్డి' అనే పుస్తకాన్ని బీసీ నేతలు విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నందం అబద్దయ్య మాట్లాడుతూ జగన్ పాలనలో 74 మంది బీసీలు దారుణహత్యకు గురయ్యారని ఆరోపించారు. ఐదువేల మంది బీసీలపై దాడులు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసినా పెత్తనమంతా సకల శాఖ మంత్రి సజ్జలదేనని విమర్శించారు. రాష్ట్రంలోని జిల్లాలను ఐదు విభాగాలుగా చేసి రెడ్డి సామంత రాజులు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. పేరుకే మంత్రి పదవులని, పెత్తనం రెడ్డిరాజులదేనని విమర్శించారు. మంగళవారం నాడు గుంటూరులోని ఎన్జీవోస్ కళ్యాణ మండపంలో జరిగే గుంటూరు జిల్లా అఖిలపక్ష బీసీ రౌండ్ టేబుల్ సమావేశానికి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బీసీ నాయకులు, కార్యకర్తలు, బీసీలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి రాగనే 30కి పైగా బీసీ సంక్షేమ పథకాలు రద్దు చేశారన్నారు. బీసీ రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధమైన పదవులు దూరం చేశారన్నారు. రాష్ట్రంలో 14లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కబ్జా చేస్తున్నారని, వాటిలో బీసీలవే ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో 70 వేలకు పైగా బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. చంద్రబాబు హయాంలో బీసీలకు రాజ్యాంగ పదవులు ఉండేవని, జగన్ పాలన అంతా పెద్దరెడ్డిల మయంగా మారిందని విమర్శించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే మహిళలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తారన్నారు. అలాగే బీసీకు ప్రత్యేక చట్టం తీసుకరావడంతో పాటు అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటారన్నారు. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు మాట్లాడుతూ సీఎం జగన్ నా బీసీలు అంటూ బీసీల గొంతు కోస్తున్నారని ఆరోపించారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ.76 వేల కోట్లుదారి మళ్లించారని ఆరోపించారు. బాపట్ల జిల్లాలో అమర్నాథ్‌గౌడ్ అనే బాలుడిపై పెట్రోలు పోసి కాల్చిచంపడం, ప్రొద్దుటూరులో చేనేత వర్గానికి చెందిన అడ్వొకేట్ నందం సుబ్బయ్య వైసీపీ అవినీతిని ప్రశ్నించినందుకు హత్య చేయడం లాంటి 74 సంఘటనలు చూస్తుంటే రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా లేదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్, చంద్రబాబులు బీసీలకు వెనుదన్నుగా నిలిచి 34 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. బీసీల బాంధవుడుగా చంద్రబాబు నిలిచారని, రాబోయే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెబుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు కఠారి అప్పారావు, రాష్ట్ర పద్మశాలి సాధికార సమితి సభ్యులు ఊట్ల శ్రీమన్నారాయణ, పార్లమెంట్ పద్మశాలి సాధికార సమితి కన్వీనర్ బట్టు చిదానందశాస్త్రీ, మున్నంగి శేషగిరిరావు, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, అన్నం నాగబాబు, బూదాటి శ్రీనివాసరావు, గోలి శౌరి, సి.హెచ్ వీరేశ్వరరావు, దామర్ల దుర్గారావు, కోవెలకారు రామకృష్ణ, గుంటి నాగరాజు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, ఇజ్జగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాపులకు తగినన్ని సీట్లు ఇవ్వకపోతే ఏ పార్టీ అయినా కనుమరుగవ్వడం ఖాయం



గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా కాపు సంఘ నాయకులూ హెచ్చరించారు. సోమవారం నగరంలోని ఓ హొటల్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు అమ్మ శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ కాపులను గుర్తించని పార్టీ కనుమరుగవ్వడం కావడం ఖాయమని, గుర్తించిన పార్టీలకు కాపులు అండగా ఉంటారన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 4 అసెంబ్లీ స్థానాలు ,1 పార్లమెంట్ స్థానాలు కాపులకు కేటాయించాలని డిమాండు చేశారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో 1 పార్లమెంట్ 2 అసెంబ్లీ స్థానాలను కేటాచలన్నారు. 27 శాతం ఉన్న కాపులు రాష్టంలో నిర్ణయాత్మకంగా ఉన్నారని పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం కాపులకు తగిన సీట్లను అన్ని రాజకీయ పార్టీలు రాష్టంలో కేటాయించాలన్నారు. ఎన్నికల ముందు అలివికాని హామీలు ఇచ్చి కాపులను మోసం చేయొద్దని వారు హెచ్చరించారు. రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు యర్రగోపు నాగేశ్వరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాపులకు అత్యధిక సీట్లు కేటాయించిన పార్టీకే మా మద్దతు అని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఉన్నాం. జిల్లా కాపునాడు అధ్యక్షులు మిరియాల గోపి కాపులకు ఏ పార్టీ సరైన గుర్తింపు ఇవ్వటం లేదన్నారు. గుర్తింపు ఉన్న పార్టీ అధికారం లో లేదని , అధికారంలో ఉన్న పార్టీ గుర్తించడం లేదన్నారు. రాష్టంలో ఏ పార్టీ అయిన గెలిచే ప్రాంతాల్లో కాపులకు సీట్లు కేటాయించాలన్నారు. రాష్ట్ర కాపు మహిళా నాయకురాలు పాకనాటి రమాదేవి మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో 6 లక్షల మంది కాపులు ఉన్నారు. కాపులను గుర్తించిన పార్టీని భుజాన పెట్టుకుంటాం. గతంలో కాపులను నమ్మించి మోసం చేసిన పార్టీలు కనుమరుగయ్యాయన్నారు. బిట్రగుంట మల్లికా మాట్లాడుతూ కాపులు అత్యధికంగా ఉన్న ప్రాంతాలల్లో కాపుల ఓట్లను తొలగిస్తున్నారని పేర్కొ న్నారు. రాజ్యాధికార దిశగా రాష్టంలో ఉన్న అన్ని కాపు సంఘాలు కాపు నాయకుల కలిసి పనిచే యాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకాపు సంక్షేమ సేన జాయింట్ సెక్రటరీ వెలిదండి కోటేశ్వర రావు, పివి ఆర్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నారాయణ, కాపునాడు జిల్లా ప్రధాన కార్యదర్శి రాగం సదాశివరావు, కాపునాడు గుంటూరు తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు బండి రామప్రభు, తెలగ అభ్యుదయ సంఘ కార్యదర్శి డేగల వెంకటేశ్వర రావు,అఖిల భారత కాపు సమాఖ్య ఉపాధ్యక్షులు బొక్కిసం శివరాం, అఖిల భారత కాపు సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి మేకల బాబు రావు,మెల్లం సైదయ్య,బొబిలి రామారావు, చింతకాయల రామారావు,కలగంటి త్రిపుర సుందరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో బీసీల తిరోగమనం



గుంటూరు , మేజర్ న్యూస్ : వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో వెనుకబడిన వర్గాలు మరింత పేదరికంలోకి జారిపోయాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ నిమ్మల శేషయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గుజ్జనగుండ్ల లోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లా డారు. బూటకపు హామీలతో బీసీ వర్గా లను మభ్యపెట్టి వైసీపీ అధికారంలోకి వచ్చిందని శేషయ్య విమర్శించారు. సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. అల్పసంఖ్యాక వర్గాలకు మండలిలో తగు ప్రతినిత్యం కల్పిస్తామన్న హామీ ఏమైందని శేషయ్య ప్రశ్నించారు. బీసీ కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి బలహీన వర్గాలకు అన్యాయం చేసిందని ఆయన వ్యక్తం చేశారు. బీసీ యువత స్వయం ఉపాధి అవకాశాలకు గండి కొట్టిందన్నారు. బీసీల సామాజిక బస్సు యాత్రను చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ప్రకాశం జిల్లాలో బీసీ ఎమ్మెల్యేని కనీసం స్టేజి మీదకు కూడా ఆహ్వానించకపోవడం అణచివేతకు నిదర్శనం కాదా అని శేషయ్య నిలదీశారు. బీసీలంటే బ్యాక్? బోన్? క్లాస్? అంటూ పొగిడే సీఎం జగన్? అదే బీసీలపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతుంటే ఎందుకు నిలువరించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో కనీసం ఒక్క బీసీ కుటుంబాన్ని పేదరికం నుంచి విముక్తి చేశారా అంటూ శేషయ్య ప్రశ్నించారు. ఎవరినైతే నమ్మించి మోసం చేశారో అదే బీసీలు వైసీపీ ప్రభుత్వానికి తగు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నట్లు శేషయ్య వ్యక్తం చేశారు. వివిధ కులాల పేర్లతో సదస్సులు ఏర్పాటు చేస్తూ బీసీల మధ్య విద్వేషాలు రగల్చటానికి వైసీపీ ప్రయత్నిస్తోందని డాక్టర్ నిమ్మల శేషయ్య ఆరోపించారు.

# బీసీ, యస్సి , ఎస్టీ , ముస్లిం ప్రజలకు అండగా జనసేన ఉంటుంది



గుంటూరు, మేజర్ న్యూస్: బీసీ, యస్సి , ఎస్టీ , ముస్లిం గౌరవ సభలో గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్, అట్టడుగువర్గాల ప్రజల్ని సైతం మోసం చేసిన నీచుడు జగన్ రెడ్డి, ఓటు బ్యాంకు రాజకీయాలకు జనసేన దూరం, రాజ్యాధికారంలో బహుజనులకు భాగస్వామ్యమే పవన్ కళ్యాణ్ లక్ష్యం, పేద ,బడుగు బలహీన వర్గాల ప్రజలకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. 11వ డివిజన్ పరిధిలోని జాకీర్ హుస్సేన్ నగర్లో సోమవారం బీసీ, యస్సి, ఎస్టీ, ముస్లిం గౌరవ సభ జరిగింది. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఆషా ఆధ్వర్యంలో సుమారు ఐదు వందల మంది ముస్లిం, మైనారిటీలు, దళితులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ పేదల పక్షపాతినని తనను తాను చెప్పుకునే జగన్ రెడ్డి తన పాలనలో మాత్రం అట్టడుగువర్గాల ప్రజల జీవితాలతో చెలగాటమాడు తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లిం మైనారిటీలకు జగన్ రెడ్డి తీరని ద్రోహం చేశాడని మండిపడ్డా రు. షాదీ తోఫా, రంజాన్ తోఫా నిలిపివేయటమే కాకుండా ముస్లిం విద్యా ర్థులకు విదేశీ విద్యను సైతం దూరం చేశాడని విమర్శించారు. ఇక దళితులకు జగన్ రెడ్డి చేసిన ద్రోహం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే కాదు దేశ చరిత్రలోనే మరొకరు చేయలేదని ధ్వజ మెత్తారు. దళితుల సమగ్ర అభ్యున్నతి కోసం అమ లవుతున్న సుమారు 27 సంక్షేమ పథకాలను ఆపేసిన దళిత ద్రోహి జగన్ అంటూ విరుచుకు పడ్డారు. దశాబ్దాలుగా పేదలను ఓటు బ్యాంకు గానే అన్ని రాజకీయ పార్టీలు చూస్తున్నాయని ఇటువంటి రాజకీయాలకు జనసేన దూరమన్నారు. జనసేన సిద్ధాంతాల పట్ల, పవన్ కళ్యాణ్ భావజా లం పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్న ప్రతీ ఒక్కరినీ జనసేన కుటుంభంలోకి ఆహ్వానిస్తున్నా మని నేరేళ్ళ సురేష్ అన్నారు. జిల్లా అధికార ప్రతి నిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ ఇన్నాళ్లు అధికారానికి దూరంగా ఉన్న బహుజనులను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయటమే పవన్ కళ్యాణ్ ప్రధాన లక్ష్యమన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక దళితులపై, బీసీలపై గతంలో ఎన్నడూ లేనివిధంగా భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగర ఉపాధ్యక్షుడు కొండూరి కిషోర్ మాట్లాడుతూ దళితుల్ని చంపి డోర్ డెలివరీ చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఘోరీ కట్టేందుకు దళిత సమాజం ఎదురుచూస్తోందన్నారు. జగన్ రెడ్డి పెదాల నుంచి మాత్రమే నా యస్సిలు , నా ఎస్టీలు అనే మాట వస్తుందని ఆయన గుండెల్లో రెడ్లకు తప్ప మరొకరికి చోటు లేదని కిషోర్ దుయ్యబట్టారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గుండ్రెడ్డి అనిల్, రాష్ట్ర కార్మిక సంఘ నేత సోమి శంకర రావు, నగర ఉపాధ్యక్షుడు చింతా రాజు, కొండూరు కిషోర్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శులు యడ్ల నాగ మల్లేశ్వరరావు ,ఆనంద్ సాగర్, నగర కార్యదర్శిలు, పావులూరి కోటేశ్వరావు, కార్తిక్, అయుబ్ ఖాన్, భాష, రెల్లి యువ నేత సోమి ఉదయ్, కరీముల్లా , మహంకాళి శ్రీనివాసరావు , నవీన్ , రోశయ్య , దుర్గాప్రసాద్ , రజాక్ , గోపి మరియు జనసైనికులు పెద్దఎత్తున వీరమహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా సాక్షి భావనారాయణ స్వామి అష్ట బంధన మహా కుంభాభిషేకము ఆరంభం







పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణ స్వామి అష్ట బంధన మహా కుంభాభిషేకములు సోమవారం ఆరంభమయ్యాయి. అష్ట బంధన మహా కుంభాభిషేకములు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ పండితులు శ్రీమాన్ దీవి ఫణి కుమార్, శ్రీ సాక్షి భావనారాయణ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు పరాశరం రఘునాథ బాబు ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు . శ్రీ తోటమ్మ తల్లి అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ తోటమ్మ తల్లి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిం చారు. ఈ కార్యక్రమాలలో పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దంపతులు స్వీయ పర్యవే క్షణలో నిర్వహించారు. విశ్వక్సేన ఆరాధన పుణ్యా హము, ఆచార్యాది రిత్విక్ కరణము చేశారు. సాయంత్రం శ్రీ స్వామి వారి సన్నిధిలో అనుజ్ఞ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహము, అజస్త్ర దీపారా ధన, రక్షాసూత్ర ధారణ, మత్యాంగ్రహణము, వాస్తు హెూమము, అంకురార్పణ, కళాపకర క్షణ, కుంభారాధన, ఉక్త హెూమము హెూమము, ప్రాయశ్చిత్త హెూమము, నీరాజనం మంత్ర పుష్పము, తీర్థ గోష్టి,అకల్మష హెూమములు నిర్వహించారు. శ్రీ స్వామివారి హెూమం కార్యక్రమాలను ఎమ్మెల్యే రోశయ్య, సతీమణి, శ్రీ సాక్షి భావనారాయణ స్వామి పాలకవర్గ సభ్యురాలు లక్ష్మీ సరస్వతి దంపతులు ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ సాక్షి భావనారాయణ స్వామి, ఉప ఆలయాల్లో ఎమ్మెల్యే రోశయ్య దంపతులు, దేవస్థానం పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు నేత్రానందంగా శ్రీ స్వామివారి అష్ట బంధన మహా కుంభాభిషేకములు తిలకించారు. 29వ తేదీన శ్రీ స్వామివారి మహా కుంభాభిషేకము, అన్న సంతర్పణ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వ రరావు, శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నాగసూరి ప్రతాప్ కుమార్, శ్రీ సాక్షి భావనారాయణ స్వామి దేవస్థానం పాలకవర్గ సభ్యులు, అసిస్టెంట్ కమిషనర్ ఆర్ రమణమ్మ, శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి శ్రీనివాస్, లతోపాటు శ్రీ స్వర్ణపురి భావదేవ మహా కుంభాభిషేక నిర్వహణ కమిటీ సభ్యులు పీవీ ఎస్ ఎస్ వి ప్రసాద్, సిహెచ్ ఎల్ ఎన్ ప్రభాకర్, వేములూరి వెంకటేశ్వర గుప్తా, కారుమూరి శ్రీనివాస్, గోపాలం రామనారాయణ, తాడికొండ వెంకట శివ నాగేంద్రం, అంబటి పూర్ణ, ఆముదాలపల్లి రామకృష్ణ శేషతల్ప సాయి, కొల్లిపర శ్రీనివాసరావు, ఇనగంటి సుబ్బారావు, చుండూరు వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 200 కిలోమీటర్లు సైకిల్ యాత్ర నిర్వహించిన జీఎస్టీ కమిషనర్ నరసింహారెడ్డి




గుంటూరు మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఐదు జిల్లాల సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ గుంటూరు జిఎస్టి కమిషనర్ సాదు నరసింహారెడ్డి తదితర ఉద్యోగులు మిత్ర బృందం 200 కిలోమీటర్లు సైకిల్ యాత్ర నిర్వహించారు. ఆదివారం విజయవాడ లయోలా కాలేజీ నుంచి ప్రారంభమైన సైకిల్ యాత్ర మాటూరు మండలం కోనంకి వరకు కొనసాగింది తిరిగి మరల కోనంకి నుంచి ప్రారంభమైన సైకిల్ యాత్ర విజయవాడ లయోలా కాలేజీకి సోమవారం చేరుకుంది. మొత్తం 200 కిలోమీటర్లు సైకిల్ యాత్ర నిర్వహించినట్లు జిఎస్టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలనే భావనతో సైకిల్ యాత్ర చేపట్టమన్నారు.సైకిల్ యాత్ర వలన ఆరోగ్యంతో పాటు వివిధ వర్గాల ప్రజలను మిళితంపై వివిధ అంశాలను చర్చించామన్నారు. యాత్రలో పాల్గొని సహకరించిన తోటి ఉద్యోగులు మిత్రులను ఆయన అభినందించారు ప్రభుత్వ పరమైన సేవలను అందిస్తూ ప్రజలకు కావాల్సిన అంశాలను అవగాహన కలిగించడానికి తాము నిరంతరం ప్రయత్నిస్తుంటామన్నారు భవిష్యత్తులో ప్రజలకు అవగాహన కలిగించే మరిన్ని కార్యక్రమాల తమ శాఖ ద్వారా నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు సోమవారం తిరిగి వచ్చిన కమిషనర్ సాధు నరసింహారెడ్డి తదితరులను అభినందిస్తూ శాఖ పరంగా ఉద్యోగులు శాలువాలు కప్పి సత్కరించారు.

## శారీరక మానసిక ఆరోగ్యం ఉన్నప్పుడే విద్యార్థులు విద్య సక్రమంగా అభ్యసించగలరు : డాక్టర్ సింధు




పొన్నూరు మేజర్ న్యూస్ : విద్యార్థి దశలో ఆరోగ్యాన్ని సక్రమంగా ఉంచుకోవడం ద్వారా విద్యాభ్యాసం సునాయాసంగా అభ్యసించవచ్చునని డాక్టర్ సింధు పేర్కొన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణ కోడూరు చైల్డ్ హెూమ్ నందు ఇన్నర్ వీల్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు డాక్టర్ సింధు కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోబ్రాడి పేట 2/17 బి హెచ్ హెచ్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిలింగ్ మీటింగ్ జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు కె.బుల్లియ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని అందరూ వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు సమస్యలు గురించి మాట్లాడారు. గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ 13/2020 గౌరవ అధ్యక్షులు కాకర్ల వెంకట రామి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమక్షంలో సమగ్రంగా అధ్యయనం చేసిన విషయాలు గురించి మాట్లాడారు. గౌరవ అధ్యక్షులు కాకర్ల వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో అతి త్వరలో సమస్య కు పరిష్కారం చూపుతారు అని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల అసోసియేషన్ 13/2020 రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బండారు శ్రీనివాసరావు ఇతర వార్డ్ సచివాలయం కార్యదర్శులు, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బత్తుల అంకమ్మ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్, భార్గవ్, అదనపు జనరల్ సెక్రెటరీ కిషోర్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బండారు శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి పడకల అందజేత



పొన్నూరు మేజర్ న్యూస్ : మాదాసు సత్యానందం ఎనిమిదో వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు పలు సేవా కార్యక్రమాల్ని సోమవారం చేపట్టారు. మామిళ్లపల్లి గ్రామములో సీనియర్ నాయకులు మాదాసు సత్యానందం 8 వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో సత్యానందం విగ్రహం దగ్గర ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఆయన పార్టీకి చేసిన సేవల గురించి, గ్రామానికీ చేసిన మంచి గురించీ మాజీ సర్పంచ్ లంకపోతు పిచ్చిరెడ్డి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సత్యానందం కుమారుడు మాదాసు భీమానందం గ్రామంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కొరకు ప్రత్యేక పడక మరియు 10 కుర్చీలు దానం చేయడం జరిగింది.ఇంకా అలాగే భవిషత్తులో ఆసుపత్రికి ఎలాంటి అవసరం ఉన్నా తప్పకుండ చేస్తాను అని చెప్పడం జరిగింది. అలాగే బ్రాహ్మణకోడురు గ్రామములోగల అనాధ ఆశ్రమంలో అన్నదానం చెయ్యడం జరిగింది.

## రేషన్ డీలర్లు ,ఎండియూలు అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు: తాసిల్దార్ జియావుల్ హక్



పెదకూరపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన పెద్దకూరపాడు తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం డీలర్లకు ఎండియులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో ఎమ్మార్వో జియావుల్ హక్ మాట్లాడుతూ డీలర్లు ఎండియూలు నిబద్ధతతో పనిచేయాలని రేషన్ బియ్యం డోర్ డెలివరీ సక్రమంగా నిర్వహించాలని ప్రతి నెల వాళ్ళ పని తీరుపై ఇన్స్పెక్షన్ కొనసాగుతుందని జియో ట్యాగ్ చేయడం జరుగుతుందని అన్నారు. డీలర్లు ఎండీయూ లపై ప్రజలు ఏ సమస్య తెచ్చిన ఏ గ్రామంలోనైనా డీలర్లు గాని ఎం డి యు లు కానీ అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది డీలర్లు ఎండియూలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి దీపోత్సవం లో పాల్గొన్న మర్రి దంపతులు



చిలకలూరిపేట,మేజర్ న్యూస్ : మండలం లోని లింగారావుపాలెంలో ఉన్న శ్రీ గంగాపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం (శివాలయం) నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవ కార్యక్ర మంలో శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ ,లలితమ్మ దంపతులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు మర్రి దంపతులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. రోజుకో వత్తి వంతున ఏడాదిపాటు శుభాలు కలగా లని 365 ఒత్తులను మర్రి రాజశేఖర్ లలితమ్మ దంపతులు వెలిగించి మహాదీపారాధన చేశారు. వైభవంగా జరిగిన ఈకార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు. ఓం నమశ్శివాయ అంటూ శివ నామ స్మరణ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మర్రి అభిమానులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

-రైతులకు అందుబాటులో విత్తనాలు ఉంచాలి
-మంచినీటి కోసమే సాగర్ నుంచి నీరు విడుదల
-కలెక్టర్ లోతేటి శివశంకర్




నరసరావుపేట ప్రతినిధి, న్యూస్: వర్ష భావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ప్రత్యమ్నాయ పంటలపై దృష్టి సారిం చాలని కలెక్టర్లో తేటి శివశంకర్ సూచించారు. కలెక్టరే ట్లో జరిగిన వ్యవసాయ, సలహా మండలి సమావేశం జరిగింది. సమావేశానికి సలహా మండలి చైర్మన్ సాయి మార్కండేయ రెడ్డి అధ్యక్షత వహించారు. కలెక్టర్ మాట్లా డుతూ ఏడాది వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో రైతులు పొలాలను బీడు పెట్టకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. అందుకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచుతామన్నారు. సాగర్ నుండి త్రాగటానికి మాత్రమే నీరు విడుదల చేయనున్నట్లు తెలిపారు. హామీ పథకం ద్వారా నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ సాంప్రసాద్ మాట్లాడుతూ కంది పంటను వేసుకోవాలని సూచించారు కంది పండు కరెక్ట్ గా పర్యవేక్షిస్తే అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. సలహామండలి చైర్మన్ సాయి



మార్కండేయ రెడ్డి మాట్లాడుతూ రబీలో ప్రత్యామ్నాయ పంటలతో పాటుగా, పశువుల గ్రాసం గ్రాసం కూడా వేయాలని సూచించారు. సాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ వరలక్ష్మి మాట్లాడుతూ రబి డివిజన్ లో నీటి విడుదల చేయడం కష్టంగా ఉంటుందని మంచినీటికి మాత్రం విడుదల చేస్తామని ఈ విషయంలో రైతులు సహకరించాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళి మాట్లాడుతూ జిల్లాలో శనగ మినుము పెసర నువ్వుల పంట సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన టీడీపీ సీనియర్ నాయకులు చలమారెడ్డి

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్‌ఛార్జ్ కొమ్మారెడ్డి చలమారెడ్డి తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం సీఎం జగన్మోహన్ రెడ్డి సమక్షంలో, ప్రభుత్వ విప్ పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



చలమారెడ్డితో పాటు టీడీపీ స్థానిక నాయకులు కె.శ్రీనివాసరెడ్డి, కె.రామ చంద్రారెడ్డి, కె.వెంకటేశ్వరరెడ్డి, కె.షణ్ము క్ రెడ్డి, వి.శంకర్ సీఎం సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సం దర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని వైఎ స్సార్ సీపీలోకి ఆహ్వానించారు.

